ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

మాట్లాడుతున్న సీఈవో సుధీర్‌కుమార్

సోన్, ఫిబ్రవరి 9 : సోన్ మండలంలోని జాఫ్రాపూర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను జడ్పీ సీఈవో సుధీర్‌కుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు దగ్గరపడుతున్నందున బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. పాఠశాలలో కలియ దిరుగుతూ పాఠశాలలో పచ్చదనం పరిశుభ్రత, మధ్యాహ్న భోజనం అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులకు పలు సైన్స్ ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. హెచ్ఎం తొడిశెట్టి పరమేశ్వర్, ఉపాధ్యాయులు నగేశ్‌కుమార్, ఆసిఫ్ అలీ, విజయమాల, అనిత, పంచాయతీ కార్యదర్శి శారద, తదితరులున్నారు.

ఐక్యతతో సంఘాన్ని అభివృద్ధి చేసుకుందాం

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 9 : అందరం ఐక్యమత్యంగా ఉండి మున్నూరుకాపు సంక్షేమ సంఘాన్ని జిల్లాలో మరింత అభివృద్ధి చేసుకుందామని మున్నూరు కాపు ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ పటేల్ పేర్కొన్నారు. గురువారం రాత్రి నిర్మల్ పట్టణంలోని సోఫీనగర్ మున్నూరు కాపు సంఘం భవనంలో క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిషన్‌పటేల్, జిల్లా అధ్యక్షులు గంగాధర్‌పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సమీర్‌పటేల్, అసోసియేషన్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు పటేల్, ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు నంద అశోక్‌పటేల్, బారె శ్రీనివాస్‌పటేల్, సృజయ్‌కుమార్, సురేందర్‌పటేల్, కే ప్రవీణ్‌పటేల్, బొమ్మిడి సురేశ్‌పటేల్, ప్రవీణ్‌పటేల్, రాధికపటేల్, శివకుమార్‌పటేల్, చంద్రశేఖర్‌పటేల్, ఉద్యోగులు పాల్గొన్నారు.

అటవీ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 9 : నిర్మల్‌లోని అటవీ శాఖ కార్యాలయంలో శుక్రవారం టీఎన్‌జీవో అటవీ ఉద్యోగుల సంఘం డైరీని బాసర సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ శ్రావన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. నిర్మల్ టీఎన్‌జీవో అధ్యక్షుడు ప్రభాకర్, శ్రీనివాస్, జాదవ్ నరేశ్, అరుణ్‌పాల్గొన్నారు.

PUBLIC NOTICE

All the general public here by informed that **Sri. Rachakonda Kiran Kumar S/o Satya Narayana, Occ: business, R/o H.no.18-166 vidya nagar Khanapur, Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the open plot no 2M in Syno 253/2/3/1 & 255/1^B/3, total admeasuring area 250.00 Sq feet-27.77 Sq. yards = 23.22 Sq meters situated at Sathanpally, village R/M Khanapur Dist Nirmal, Telangana State which is bounded by East plot no 3M, West place no 1M North Plot no 1 and South Nirmal to Manchiryal Road At present **Sri. Rachakonda Kiran Kumar** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd, Branch Nirmal for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered

Hence this notice

Sd/- J.KRISHNA MOHAN RAO,
Advocate,Shastrinagar
South,Nirmal.Cell:9959298938.

PUBLIC NOTICE

All the general public here by informed that **Sri. Thirupati Praveen Kumar S/o Jagadishwar Rao, Occ: business, R/o H.no. 2-100/2, Ambakanti village, R/M Kuntala, Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the open plot nos. 19 to 21 in Sy no. 75/BU & 76/^A, total admeasuring area 3000 Sq. feet = 333.33 Sq yards = 278.7 Sq. meters situated at Neelaipet village, R/M Nirmal (R), Dist. Nirmal, Telangana State which is bounded by East: plot no. 18, West: place of others, North: 20' wide road and South: place of others. At present **Sri. Thirupati Praveen Kumar S/o Jagadishwar Rao** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch: Nirmal for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered.

Hence this notice.

Sd/- J.KRISHNA MOHAN RAO,
Advocate,Shastrinagar
South,Nirmal.Cell:9959298938.

PUBLIC NOTICE

All the general public here by informed that **Smt. VADLAVOJA SWAPNA W/o MAHENDHAR, Occ: Beedi Rolling, R/o Mupkal village, R/M Balkonda, Dist. Nizamabad** intended to deposit his title deeds of the over the property of the open plot in Sy.no. 380/ఆ, total admeasuring area 74' x (32'+31'-3")/2 = 2340.25 Sq. feet= 260.02 Sq. yards = 217.40 Sq. meters situated at Mupkal village, R/M Balkonda, Dist. Nizamabad, Telangana State which is bounded by East: 18' wide road, West:plot of others, North: plot of Kanchu Mohan and South: plot of Kanchu Ramulu. At present **Smt. Vadlavoja Swapna W/o V. Mahendhar** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch: Nirmal for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered.

Hence this notice.

Sd/- J.KRISHNA MOHAN RAO,
Advocate,Shastrinagar
South,Nirmal.Cell:9959298938.

పదో సారి వంద శాతం లక్ష్యంగా..

- జామ్ గురుకులంలో ప్రత్యేక తరగతులు
- ఉపాధ్యాయుల పకడ్బందీ ప్రణాళిక
- తొమ్మిదేళ్లుగా వంద శాతం ఉత్తీర్ణత

జామ్ బాలికల గురుకులంలో రోజూ వారీ పరీక్ష రాస్తున్న విద్యార్థినులు

సారంగాపూర్, ఫిబ్రవరి 9 : విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పే దశ పదో తరగతితోనే ప్రారంభమవుతుంది. విద్యార్థులు మొదటి సారి రాసే పబ్లిక్ పరీక్షల్లో సాధించే ఉత్తమ గ్రేడ్‌లే భవిష్యత్‌కు పునాది. ప్రణాళిక అమలులో భాగంగా పాఠ్యాంశాలను పూర్తి చేశారు. మంచి ఫలితాల సాధనే లక్ష్యంగా ఉపాధ్యాయులు రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. మెరుగైన ఫలితాలు రాబట్టాలనే తపనతో విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. సారంగాపూర్ మండలం జామ్ బాలికల గురుకుల విద్యాలయంపై నమస్తే తెలంగాణ అందిస్తున్న ప్రత్యేక కథనం.. ఈ గురుకుల విద్యాలయంలో ఏడాది 77 మంది పదోతరగతి చదువున్నారు. గత డిసెంబర్‌లో పాఠాలు పూర్తి చేసి ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం 7:30, సాయంత్రం 6 నుంచి 7 వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ ఒక పరీక్ష ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థులకు ప్రిన్సిపాల్ కార్యదర్శి ఒక్కొక్క విద్యార్థిపై అల్పాహారానికి రూ. 20 చొప్పున ఖర్చు చేస్తున్నారు. అయితే విద్యార్థులకు వచ్చిన నిధులతో ప్రతి రోజు రాత్రి డ్రైఫ్రూట్స్‌ను అందించి ఆకలి తీరుస్తున్నారు. విద్యార్థులను వారి ప్రతిభ ఆధారంగా విభజించి వెనుకబడిన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.

తొమ్మిదేళ్లుగా వందశాతం ఉత్తీర్ణత..

జామ్ గురుకులం తొమ్మిదేళ్లుగా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నది. 2014-2023 సంవత్సరం వరకు వంద శాతం ఉత్తీర్ణత సాధించింది. ఈ ఏడాది కూడా వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు కష్టపడుతున్నారు. ఈ సారి ఎలాగైన మంచి గ్రేడ్స్ సాధించాలని విద్యార్థినిలు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు.

ఉత్తమ ఫలితాల సాధించేందుకు...

విద్యార్థులకు పదో తరగతి ఎంతో కీలకం. ఇక్కడ మంచి గ్రేడ్లు సాధిస్తేనే భవిష్యత్‌కు బాటలు పడుతాయి. అందుకు పక్కా ప్రణాళిక రచించుకొని ముందుకు సాగుతున్నాం. ఈ ఏడాది వంద శాతం ఫలితాలు రావడం కోసం విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నాం. సంబంధిత ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులు వారి సందేహాలను నివృత్తి చేసుకుంటున్నారు. ఉత్తమ గ్రేడ్ సాధించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాం. ప్రత్యేక తరగతులపై మరింత శ్రద్ధ వహిస్తున్నాం.

- రమకల్యాణి, ప్రిన్సిపాల్

యువతి హత్య కేసులో నిందితుడి అరెస్టు

ఖానాపూర్ టౌన్, ఫిబ్రవరి 9 : ఖానాపూర్‌లోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఫిబ్రవరి 8వ తేదీన యువతి హత్య కేసులో నిందితుడిని శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. ఖానాపూర్ సీఐ దబ్బెట మోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఖానాపూర్‌లోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన జూకింది శ్రీకాంత్ అదే కాలనీకి చెందిన చెట్‌పెల్లి ఆలేఖ్యను 5 సంవత్సరాల నుంచి ప్రేమిస్తున్నానని పెండ్లి చేసుకోవాలని వేధించేవాడు. దీంతో అందుకు ఆమె తిరస్కరించింది. ఇటీవల తిరిగి అదే విధంగా ప్రవర్తించడంతో యువతి ఆమె తల్లిదండ్రులకు ఈ విషయం చెప్పింది. పెద్ద మనుషుల సమక్షంలో యువకుడిని మందలించారు. యువకుడు పద్ధతి మార్చుకోక యువతిని అదేవిధంగా వేధించసాగాడు. యువతికి ఇటీవల వచ్చిన పెండ్లి సంబంధాలను సైతం చెడగొట్టాడు. ఆలేఖ్య ప్రేమించకపోవడం తో ఎలాగైనా ఆమెకు వేరే వ్యక్తితో పెండ్లి చేస్తారని తాను తనకు దక్కదని ఆమెపై పగ పెంచుకుని అంతమెందించాలని నిర్ణయించుకున్నాడు. గురువారం మధ్యాహ్నం ఆలేఖ్య సన్‌సిల్క్ టైలరింగ్ సెంటర్‌లో కోచింగ్ అనంతరం తన వదిన జయశీలత, అల్లుడు రియాన్స్‌తో కలిసి ఇంటికి తిరిగి వస్తుండగా దిల్‌వార్‌పూర్ చౌరస్తాకు కొద్ది దూరంలో ఆమెను చంపాలనే ప్లాన్ వేశాడు. పథకం ప్రకారం కొబ్బరి బొండాలు నరికే కత్తితో ఆలేఖ్య తల, మెడపై దాడి చేయడంతో మృతి చెందింది. పక్కనే ఉన్న జయశీల, జయశీల కుమారుడు రియాన్స్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నారు. నిందితుడిని శుక్రవారం ఉదయం పట్టుకుని హత్యకు వాడిన కొబ్బరి బొండాలు నరికే కత్తిని స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించినట్లు సీఐ మోహన్ తెలిపారు. సీఐ వెంట ఎస్ఐ లింబాద్రి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

నిందితుడి అరెస్ట్ వివరాలు వెల్లడిస్తున్న సీఐ మోహన్

ఈవీఎం గోదాంల తనిఖీ

వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్

సోన్, ఫిబ్రవరి 9 : జిల్లా కలెక్టరేట్ సమీకృత భవనంలో ఈవీఎం గోదాంలను జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ శుక్రవారం తనిఖీ చేశారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈవీఎం, వీవీప్యాట్ యంత్రాల తనిఖీ కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేయాలని ఎలక్ట్రోల్ సిబ్బందికి ఆదేశించారు. అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, ఆర్డీవో రత్నకల్యాణి, శ్రీనివాస్ ఉన్నారు.

పీఆర్టీయూ ఆవిర్భావ వేడుకలు

నిర్మల్ అర్బన్, పిబ్రవరి 9 : నిర్మల్ పట్టణంలో శుక్రవారం పీఆర్టీయూ ఆవిర్భావ వేడుకలను జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నరేంద్ర బాబు జెండాను ఎగురవేసి పీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షులు సామల యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రమేశ్ రెడ్డి, బీ శ్రీను, మోహన్, సిద్దిరాం, అశోక్, రవి, సంజీవ రావు, సాయి ప్రసాద్, కేపీ రెడ్డి, లింగన్న, హరి ప్రసాద్ ఉన్నారు.

కవియాత్ర పోస్టర్ విడుదల

భైంసా, ఫిబ్రవరి 9 : ఈ నెల 11 న సూర్యాపేట జిల్లాలోని కోదాడలో డాక్రి సంస్థ సిలివేరు సాహితీ సేవ కళాపీఠం కవి యాత్ర సంబంధించిన పోస్టర్లను శుక్రవారం పట్టణంలోని మేధా స్కూల్‌లో విడుదల చేశారు. నిర్మల్ జిల్లా ఆరె మరాఠా సంఘం అధ్యక్షుడు జేకే పటేల్, జాదవ్ పుండలిక్ రావు, పాఠశాల డైరెక్టర్ సిందే ప్రేమానంద్, సిందే సాయినాథ్, తదితరులు ఉన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

ఖానాపూర్ టౌన్, ఫిబ్రవరి 9 : లయన్స్ క్లబ్ అధ్వర్యంలో ఖానాపూర్ పట్టణంలోని మాధవి కంటి దవాఖానాలో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య పరీక్షల అనంతరం కంటి శస్త్ర చికిత్స అవసరమున్న 10 మందిని ఆర్మూర్‌లోని లయన్స్ కంటి దవాఖానకు తరలించారు. వైద్యులు నిఖిత, లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నదాత అధ్యక్షుడు సాదుల వెంకట స్వామి, పాలెపు సుదర్శన్, కారింగుల వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

భారత్ గ్యాస్ ఏజెన్సీలో చోరీ

ముధోల్, ఫిబ్రవరి 9 : ముధోల్‌లోని భారత్ గ్యాస్ ఏజెన్సీలో గుర్తుతెలియని దుండగులు గురువారం అర్ధరాత్రి చోరీ చేసినట్లు ఎస్ఐ సాయికిరణ్ తెలిపారు. ఎస్ఐ, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం భారత్ గ్యాస్ ఆఫీస్ వెనుకభాగంలోని ఇనుప కిటికీని గ్యాస్ కట్టర్‌తో తొలగించి దొంగతనం చేసినట్లు వివరించారు. వీటిలో రూ. 10 వేల నగదుతో పాటు సీసీ కెమెరాలు, డీవీఆర్ పోయినట్లు తెలిపారు. ఘటన స్థలాన్ని ముధోల్ సీఐ మల్లేష్ పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

పారిశుధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలి

దస్తురాబాద్, ఫిబ్రవరి 9 : పారిశుధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని డీఎల్‌పీవో రమేశ్ పేర్కొన్నారు. మండల కేంద్రంతో పాటు, మున్యాల, భూత్కూర్‌లో పారిశుధ్య పనులు, నర్సరీలను, మిషన్ భగీరథ నల్లాలను,గ్యాస్ రీ వేరిఫేకషన్ ఇంటి ఇంటీ సర్వేను పరిశీలించారు. ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి, ఎంపీవో అనిల్ కుమార్,పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ,దేవేందర్, రాజేశ్వరి ఉన్నారు.

కుష్ఠు వ్యాధి నివారణపై అవగాహన

దిలావర్‌పూర్ ఫిబ్రవరి 9 : సాంగ్వీ ప్రభుత్వపాఠశాలలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలోని వైద్యసిబ్బంది విద్యార్థులకు కుష్ఠు వ్యాధి నివారణపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వాసవి మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తి గత పరిశుభ్రతను పాటించాలని కోరారు. సిబ్బంది సుశీల, ఉపాధ్యాయులు మురళీమనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలి

దస్తురాబాద్, ఫిబ్రవరి 9 : క్రీడలపై విద్యార్థులు ఆసక్తిని పెంచుకోవాలని జడ్పీటీసీ సంతపూరి శారద, కాంప్లెక్స్ హెచ్ఎం గంగాధర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బహుమతులను అందజేశారు. మాజీ సర్పంచ్ నిమ్మతోట రాజమణి శివయ్య, బాదం నిరోష లక్ష్మీరాజం దంపతులను హెచ్ఎంలు గంగాధర్, కోట వేణు, పలువురు సన్మానించారు. ఉపాధ్యాయులు కొంరయ్య, లక్ష్మి, సీఆర్పీ తిరుపతి, ఆర్పీలు జగన్, ఉదయ్, రత్నమాల, సుగుణాదేవి, భారతి, నాయకులు సంతపూరి శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వమే బాధ్యత వహించాలి

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 9 : మైనార్టీ గురుకులంలో ఇద్దరు విద్యార్థులు ఘర్షణ పడడంతో ఓ విద్యార్థి మృతి చెందాడని రాష్ట్రంలో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్న సీఎం రేవంత్ రెడ్డి స్పందించక పోవడం సిగ్గు చేటని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఏబీవీపీ రాష్ట్ర కన్వీనర్ రంజిత్ కుమార్ అన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

నిర్మల్‌అర్బన్ : పోటీలకు ఎంపికైన విద్యార్థులు

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 9 : రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు నిర్మల్‌లోని మహాత్మాజ్యోతిబా పూలే విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నందకుమార్ తెలిపారు. ఈనెల 7వ తేదీన జిల్లా స్థాయిలో జరిగిన అథ్లెటిక్ సబ్ జూనియర్ పోటీలలో పాఠశాలకు చెందిన పీ శివ కుమార్, రేవంత్, కృతిక్, సాయి దీక్షిత్ గౌడ్ క్రీడలలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 10, 11 తేదీలో భద్రాద్రి కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. వీరిని శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. పీఈటీ పెంటన్న, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

ప్రశంసాపత్రం అందుకుంటున్న విద్యార్థి

జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు..

భైంసా, ఫిబ్రవరి 9 : పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ జబ్బార్ తెలిపారు. పాఠశాలకు చెందిన యోగేశ్, కళాశాలకు చెందిన సమీర్ హన్మకొండలో జరిగిన పోటీల్లో స్వర్ణ, కాంస్య పతకం సాధించారన్నారు. జాతీయ స్థాయి పోటీల్లో భాగంగా వీరు మధ్యప్రదేశ్‌లో పాల్గొననున్నారు.

సర్వేలో ప్రజలు వివరాలు తెలుపాలి

దస్తురాబాద్ : వివరాల నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న ఏడీఏ శ్రీనివాస్

కడెం : లింగాపూర్‌లో వివరాలను నమోదు చేస్తున్న ఏఈ, సిబ్బంది

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 9 : ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 200 యూనిట్ల లోపు వినియోగదారులను గుర్తించేందుకు విద్యుత్ అధికారులు నిర్వహిస్తున్న సర్వేకు వినియోగదారులు పూర్తి వివరాలు తెలుపాలని ట్రాన్స్‌కో ఎస్ఈ జయంత్ రావు చౌహాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో సర్వే ప్రారంభమైందని పేర్కొన్నారు. ఇంటికి వచ్చిన సిబ్బందికి ఆధార్ కార్డు, సర్వీస్ నంబర్, రేషన్‌కార్డు, బిల్లు రసీదు తదితర వివరాలు అందించాలని సూచించారు.

దేవునిగూడెంలో..

దస్తురాబాద్, ఫిబ్రవరి 9 : గృహజ్యోతి పథకంలో భాగంగా ఉచిత 200 యూనిట్ల కోసం ఈ నెల 15 తేదీ లోపు వివరాలను ఆన్‌లైన్‌ల్లో నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఖానాపూర్ ఏడీఏ కెశెట్టి శ్రీనివాస్ ఆదేశించారు. మండలంలోని దేవునిగూడెంలో వివరాల నమోదు ప్రక్రియను శుక్రవారం ఆయన పరిశీలించారు. సబ్ ఇంజినీర్ నాగరాజు, సిబ్బంది రాజు, సదానందం, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

కడెంలో..

కడెం, ఫిబ్రవరి 9 : మండలంలోని లింగాపూర్, కొండుకూర్, కన్నాపూర్ గ్రామాల్లో గృహజ్యోతి వివరాలను నమోదు చేసినట్లు ఎన్‌పీడీసీఎల్ ఏఈ సుమన్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి ఇంటి యజమానుల ఆధార్ కార్డ్, రేషన్, యూనిక్ ఐడీ, ఫోన్ నంబర్లను నమోదు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. జడ్పీటీసీ పురపాటి శ్రీనివాస్‌రెడ్డి, తాజా మాజీ సర్పంచ్‌లు, అధికారులు ఉన్నారు.

సోన్‌లో..

సోన్, ఫిబ్రవరి 9 : ఆయా గ్రామాల్లో ఉచిత కరెంట్ కోసం విద్యుత్‌శాఖ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. నిర్మల్ మండలంలోని ముజ్గి, వెంగ్వాపేట్, చిట్యాల్, రత్నాపూర్‌కాండ్లీ, సోన్, మాదాపూర్, పాక్‌పట్ల, న్యూవెల్మల్ బొప్పారం, తదితర గ్రామాల్లో ఈ సర్వేను విద్యుత్ సిబ్బంది చేపట్టారు.

అల్బెండజోల్ మాత్రలు వేయించాలి

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు

కడెం, ఫిబ్రవరి 9 : జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని ఈ నెల 19వ తేదీన విజయవంతం చేయాలని తహసీల్దార్ సుజాత రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం కడెం పీహెచ్‌సీలో అధికారులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేయించాలని సూచించారు. ఎంఈవో మధుసూదన్, పీహెచ్‌సీ సూపర్ వైజర్ గోపాల్, చిత్రకళ, రాధ, శేషనాజ్ పర్వీన్, భూమేశ్, నర్సయ్య, ఆర్ఐ లక్ష్మణ్, తదితరులున్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

పెంబి, ఫిబ్రవరి 9 : సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకంలో రూ. 60 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సల్లా స్వప్నిల్ రెడ్డి, నాయకులు తులాల శంకర్, భూమేశ్, మహేందర్, పంచాయతీ కార్యదర్శి అనిల్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న నాయకులు, అధికారులు

సాయిబాబా పల్లకీ శోభాయాత్రలో పాల్గొన్న అశేష భక్తజనం

వైభవోపేతం.. సాయి శోభాయాత్ర

ఖానాపూర్, ఫిబ్రవరి 9: ఖానాపూర్ పట్టణం శుక్రవారం సాయినామ స్మరణతో మార్మోగింది. బాబా ఆలయ 27వ వార్షికోత్సవం ఐదురోజులుగా వైభవంగా నిర్వహిస్తున్నారు. బాబా పల్లకీ సేవ శోభాయాత్రను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగించారు. మహిళలు మంగళహారతులతో తరలివచ్చారు. భక్తుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. గోదావరి నదిలో బాబా ఉత్సవ విగ్రహానికి అర్చకులు మంగళస్నానం, పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గంగమ్మకు హారతులిచ్చి గోదావరి తీరంలో భక్తులకు అన్నదానం చేశారు. కాగా 12న నిర్వహించనున్న జాతర, మహా అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆలయ కమిటీ పిలుపునిచ్చింది. ప్రధాన అర్చకులు రామోరుల రామకృష్ణ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, భక్తులు, సాయి దీక్ష స్వాములు పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ఖానాపూర్ : కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న టైలరింగ్ విద్యార్థులు

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 9 : ఖానాపూర్‌లో ప్రేమ పేరుతో ఉన్మాదిగా మారి అలేఖ్యను హత్య చేసిన శ్రీకాంత్‌ను కఠినం గా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మి డిమాండ్ చేశారు. శుక్రవారం సంఘ కార్యాలయ భవనంలో అలేఖ్య మృతికి సంతాపం ప్రకటించారు. జిల్లాలో కొందరు యువకులు ప్రేమ పేరుతో యువతులను హత్య చేస్తున్నారని పేర్కొన్నారు. నాయకులు నం ది రామయ్య, రాజన్న, లక్ష్మణ్, నంది సమత పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నిరసన

ఖానాపూర్, ఫిబ్రవరి 9 : అలేఖ్యను హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని పలువురు డిమాండ్ చేశారు. ఆమెకు శిక్షణ అందించిన సన్‌సిల్క్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ చౌరస్తాలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ట్రైనింగ్ సెంటర్ నిర్వాహకుడు రవి పాల్గొన్నారు.

సాగు'బడి'

పొలంలో కలుపును తొలగిస్తున్న చింతల్‌బోరి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

భైంసాటౌన్, ఫిబ్రవరి 9 : విద్యార్థులకు వరి సాగు గురించి పుస్తకాల్లో చదవడమే తప్ప ఎలా పండిస్తారో చాలా మందికి తెలియదు. ఆ విషయాలను తెలుసుకునేందుకు విద్యార్థులు పొలం బడికి హాజరయ్యారు మండలంలోని చింతల్‌బోరి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుడు కృష్ణతో కలిసి పొలం బడి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరికి నాట్లు వేయడం, సాగు, ఆహార భద్రత ఆవశ్యకత గురించి ఆయన వివరించారు. పొలం యజమాని చీకటి నాథం విద్యార్థులకు సాగు చేసే విధానాన్ని వివరించారు.

అధిక మోతాదులో యూరియాను వాడొద్దు

మాట్లాడుతున్న డీఏవో అంజి ప్రసాద్

కుంటాల, ఫిబ్రవరి 9 : రైతులు అధిక మోతాదులో యూరియా, నత్రజని వాడవద్దని డీఏవో అంజి ప్రసాద్ పేర్కొన్నారు. కల్లూరు రైతు వేదికలో రైతులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచుకోవాలని రైతులకు సూచించారు. రైతులు డీఏవో సన్మానించారు. ఏఈవో గణేశ్ పాల్గొన్నారు.

మాదాపూర్‌లో..

సోన్, ఫిబ్రవరి 9 : మాదాపూర్